## మేకగూడను సదర్శించిన ఎన్ఐఆర్‌డియూపి బ్యాంకర్ల బృందం
### మహిళా సమాఖ్య పనితీరుపై ఆరా



**నందిగామ, ఆగస్టు 7, ప్రభాతవార్త** నందిగామ మండలం మేకగూడ గ్రామాన్ని బుధవారం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఎన్ఐఆర్‌డి బ్యాంకర్ల బృందం సందర్శించింది. ఎన్ఐఆర్‌డి కోఆర్డినేటర్ అభిషేక్ నేతృత్వంలో బృందం మహిళా సమాఖ్య మహిళా సంఘాల పనితీరుపై ఆరా తీశారు. మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు తిరిగి చెల్లింపులు తద్వారా అభివృద్ధి ప్రక్రియ పై పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట జిల్లా ప్రాజెక్ట్‌మేనేజర్ స్వర్ణలత ఏబిఎన్ యాద గిరి మహిళా సమాఖ్య మహిళా సం ఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## పెద్దతూప్రా తండావాసులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**శంషాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త** పెద్ద తూప్రాతండా గ్రామంలోని పలువురికి మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ బుధవారం అందజేశారు. మండల కాంగ్రెస్ ఎసీ సెల్ అధ్యక్షుడు గణేష్ నాయక్ ఆధ్వర్యంలో కేతావత్ లింబ్య నాయక్ ముడవత్ సక్రిలకు చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వాకడావత్ మోహన్ నాయక్ టి రమేష్ సాత్విక్‌నాయక్ అశోక్త తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

## చేనేత ఉత్పత్తులను ప్రోత్సహించాలి
### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, అగస్టు 7, ప్రభాతవార్త:** చేనేత వస్తువులు భారతీయ సంస్కృతి అని దినిని మరుగునపడకుండ కాపాడుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుదవారం రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్ మండల కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ.. చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు అదేవిదంగా చేనేత కార్మికులకు ప్రభుత్వం చేయూతనందించి వారి అభివృద్ధికి తోడ్పాటునందిస్తుందన్నారు. స్వదేశీ ఉద్యమాన్ని స్మరించుకోవడానికి ఆగస్టు 7వ తేదిన జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటు న్నామన్నారు. చేనేత వస్తువులకు ఆదరణ తగ్గకుండ వాటిని ప్రోత్సహించి మన బావితరాలకు చేనేత వస్తువుల వినియోగంపై మక్కువ పెంపోందించడమే గోప్ప బహుమానమని చెప్పారు. రంగారెడ్డి జిల్లాలోని చేనేత కళాకారులకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని వారి అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి సురేష్ మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ఆకస్మిక తనిఖీ



వివరాలు అడిగి తెలుసుకుంటున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, అగస్టు 7, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా అమన్‌గల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల, అంగాన్వాడీ కేంద్రాన్ని బుదవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడి కేంద్రాల్లో అవసరమైన వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి వారానికి నాలుగు సార్లు పాఠశాల, అంగన్వాడి సిబ్బంధి వాడవాడలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. పాఠశాల అవరణను పరిశీలిస్తూ అక్కడ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యలను అడిగి తెలుసుకున్నారు. ఆకస్మిక తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి సుశిందర్ రావు, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారిణి పద్మజా రమణ, ఎంపిడిఓ, సంబంధిత అధికారులున్నారు.

## సిఎం సహాయనిధి నిరుపేదలకు వరం



లబ్దిదారులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

**షాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** సీఎం సహాయనిధి నిరుపేద లకు వరంలాంటిదని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల క్యాంపు కార్యాలయంలో బుధవారం షాబాద్ మం డలం కుర్వగూడం చెందిన జైశివకుమార్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి చరిత్రలో నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో మల్లాగూడ మాజీ సర్పంచ్ సి.జంగయ్య, నాయకులు బి.భాస్కర్‌గౌడ్, ఆర్.యాదయ్య తదితరులు ఉన్నారు.

## మైసిగండిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కడ్తాల్,ఆగస్టు 06 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైసిగండి గ్రామ సమీపంలోని ఓ రిసార్ట్‌లో చంద్రధన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2010,11 ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఒకే పాఠశాలలో చదువుకున్న 40 మంది పూర్వ విద్యార్థులంతా 13 సంవత్సరాల తర్వాత సమ్మేళనంలో ఒకచోట కలుసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి తమ అనుభవాలను, చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. రానున్న రోజుల్లో తాము చదువుకున్న పాఠాల అభివృద్ధికి తోడ్పాటునందించాలని తీర్మాణించుకున్నారు. కార్యక్రమంలో విజయ్, హరీశ్ వెంటేష్‌గౌడ్, విక్రమ్, వెంకటేష్, గిరి, శ్వేత, మౌనిక, సరస్వతి, మాధవి, శ్రీలత, లావణ్య, భాగ్య, నాజియా, అరుణ, శ్రావణి, కవిత, సరిత, మమత, జ్యోతి, మధు, మహేష్, శ్రీను, శివ, గణేష్, కుమార్, రవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పార్కుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి
## అధికారులకు కలెక్టర్ ఆదేశాలు

**పరిగి, ఆగస్టు 7 ప్రభాతవార్త** బుధవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పరిగి మున్సిపల్ పరిధిలోని జిల్లా కలెక్టర్ పర్యటించారు. మున్సిపల్‌లోని వివిధ వార్డుల్లోని మున్సిపల్‌లో పార్కులను ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేపట్టాలని కమిషనర్‌ను కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. పార్కుల్లో కాలినడక బాటలను యోగ బెడ్స్‌ను పిల్లలు ఆడుకునేందుకు వీలుగా వివిధ పరికరాలను సమకూర్చి అందుబాటులోకి తీసుకువాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రైవేట్ వెంచర్లలో కూడా పార్కులు ఏర్పాటు చేసే విధంగా యజమానులను ప్రోత్సహిం చాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు ప్రజలను భాగస్వాములను చేసి వార్డుల వారీగా పారిశుద్ధ కార్యక్రమాలను చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పర్యటనలో భాగంగా సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలను సందర్శించారు. విద్యార్థుల అవసరాలు బోజన సౌకర్యంపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తాగునీటికి ఇబ్బంది కలుగకుండా నీటి సరఫరా జరిగేలా చూడాలని తెలిపారు. పాఠశాల గదులకు తగిన మరమ్మతులు చేపట్టాలని అదేవిధంగా వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డంపింగ్‌యార్డు ఏర్పాటు నిమిత్తం స్థలాలలను గుర్తించాలని కలెక్టర్ అధికారు లకు సూచించారు. కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్ సుధీర్ తహసీల్దార్ ఆనందరావు మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెకర్ ప్రతీక్‌జైన్

# అధైర్యపడొద్దు.. సమస్యను సిఎం దృష్టికి తీసుకువెళ్తా
## కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్



వజ్రేష్‌యాదవ్‌ను కలిసి మా గ్రామాలను బయట జిల్లాల్లో ప్రభుత్వం కలపవద్దని మొరపెట్టుకున్న నాయకులు

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఆగస్టు 7, ప్రభాతవార్త** మేడ్చల్ నియోజకవర్గంలోని కొన్ని గ్రామపంచాయతీలు ఓఆర్ఆర్ లోపల,బయట ఉన్న వాటిని పరిసర మున్సిపాల్టీల్లో 23 గ్రామపంచాయతీలను విలీనం చేయటానికి ప్రభుత్వం ప్రతిపాదనలు తీసుకున్నట్లు,మిగతా 38 గ్రామపంచాయతీలలో ఎంసిపల్లి మండలం అయినా, జిల్లాలోని ఏ ఒక్క శివారు గ్రామపంచాయతీని కూడ బయట జిల్లాలో కలపకుండ చూస్తానని, సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, గ్రామాల ప్రజలు అధైర్యపడొద్దని, అవసరమైతే ఆ గ్రామాలను, మండలాలను కూడ మున్సిపాల్టీలు చేయాలని కోరనున్నట్లు టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.జగన్నాథంల ఆధ్వర్యంలో టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌ను పలువురు కాంగ్రెస్ నాయకులు కలిశారు. మండలం, శివారు గ్రామపంచాయతీల విషయాన్ని వివరించారు. ఈ సందర్భంగ టిపిసిసి ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలోని కొన్ని శివారు గ్రామాలు, మూడుచింతలపల్లి మండలం యాదాద్రి-భువనగిరి, సిద్దిపేట్ జిల్లాల్లో విలీనం చేస్తారని కొందరు అపోహలు సృష్టిస్తున్నారని, వాటిని నమ్మవద్దని, ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. ఆధారాలు లేకుండ ఎవరు కూడ మాట్లాడవద్దని, జిల్లాలో మిగిలిన గ్రామపంచాయతీల ఈ విషయాన్ని సిఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబుల దృష్టికి తీసుకవెళ్లటం జరుగుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలోని కొన్ని గ్రామపంచాతీలు మున్సిపాల్టీల్లో విలీనం చేయటానికి ప్రతిపాదనలు స్వీకరించినందున ఇక మిగిలిన గ్రామాలను గ్రామపంచాయతీలుగా ఉంచినా, లేదా కొన్ని కొన్ని గ్రామాలను కలిపి మున్సిపాల్టీలుగా చేసినా పర్వాలేదని, కాని మేడ్చల్ నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామపంచాయతీని కూడ పక్క జిల్లాల్లో విలీనం జరుగదని, జరగకుండ కూడ కాపాడుకుంటామని, సిఎం, మంత్రుల దృష్టికి తీసుకవెళ్లనున్నట్లు తోటకూర వజ్రేశ్‌యాదవ్ కాంగ్రెస్ నాయకులకు, జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వం మున్సిపాల్టీల్లో విలీన గ్రామపంచాయతీల విషయంపై కూడ సబ్‌కమిటీ వేసిందని అభిప్రాయాలు చెప్పుకోవచ్చని అన్నారు. మిగిలిన గ్రామపంచాయతీలను కూడ గ్రామపంచాయ తీలు లేదా ప్రాంతాల వారీగ ప్రత్యేక మున్సిపాల్టీలుగా చేయటానికి కూడ కృషి చేస్తామన్నారు. అయితే అవసరమైతే ప్రభుత్వం కూడ జిల్లాలోని మిగతా గ్రామపంచాయతీలుగ ఉన్న వాటిని మున్సిపాల్టీలు చేసినా పర్వాలేదన్నారు. అయితే పక్క జిల్లాలకు విలీనం చేసినా ప్రజల అభిప్రాయం లేకుండ ఏది కూడ ఏక పక్షంగా మార్పులు చేయరని ఆయన స్పష్టం చేశారు. ఏది ఏమైనా మేడ్చల్ నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామపంచాయతీని కూడ బయట పరిసర జిల్లాల్లో విలీనం చేయకుండ చూస్తానని ఆయన కాంగ్రెస్ నాయకులకు, ప్రజలకు భరోసా ఇచ్చారు. సిఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు కూడ విదేశీ పర్యటనలో ఉన్నందున వారు ఈ నెల 14న తిరిగి రాష్ట్రానికి వస్తున్నారని, శివారు గ్రామపంచాయతీలు అవుషాపూర్, అంకుషాపూర్, బోగారం, అంకిరెడ్డిపల్లి, మూడుచింతలపల్లి మండలం విషయాన్ని కలిసి వివరిస్తానని ఆయన అన్నారు. దీనికి ముందుగా డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కల దృష్టికి కూడ ఎంసిపల్లి మండలం, శివారు గ్రామపంచాయతీల సమస్యలను తీసుకవెళతానని తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. ప్రజలు ఎవరు కూడ అధైర్యపడొద్దని, అపోహలను నమ్మవద్దని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పాల్గొన్న వారిలో మూడుచింతలపల్లి మండల మాజీ వైస్‌ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డి.వెంకటేశ, వంగ లక్ష్మారెడ్డి, నర్సింలు, భస్వారెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలి




ఎస్ఐకి వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు

**కొడంగల్,ఆగస్టు7,ప్రభాతవార్త :** భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) కొడంగల్ కమిటీ జిల్లా ఉపాధ్యాక్షులు అనిల్ అధ్వర్యంలో ఎస్ఐకి నతిపత్రంను అందించారు.కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న అమ్మయిలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఆకతాయిలపై చర్యలు తీసుకోవాలని, షీ టీమ్‌ను ఏర్పాటుచేసి కళాశాల దగ్గర పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు.అలాగే కళాశాలకు చుట్టూ ప్రహరీగోడ సరిగ్గా లేకపోవడం, విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు, ఆటలకోసం ఆటవస్తువులు,లైబ్రరీ ఏర్పాటు చేయాలని కోరారు.ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్నభోజనం ఏర్పాటు చేయాలని పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాజు,కళాశాల విద్యార్థులు పాల్గోన్నారు.

## విద్యార్థినులకు పోటీలు.. బహుమతుల పంపిణీ



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రత్యేకాధికారి ప్రశాంత్, చైర్‌పర్సన్ పావని, కమిషనర్ సాబేర్‌అలీ

**ఘట్‌కేసర్, ఆగష్టు 7, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛధనం-పచ్ఛధనం కార్యక్రమంలో భాగంగా ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు పలు అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పారిశుద్యం, మొక్కల పెంపకం, ప్లాస్టిక్ నివారణపై మున్సిపల్ అధికారులు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థినులకు చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ప్రత్యేకాధికారి ప్రశాంత్, కమీషనర్ సాబేర్‌ఆలీ, ప్రధానోపాధ్యాయురాలు విజయ, మేనేజర్ వెంకట్‌రెడ్డి, వార్డుఅధికారులు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, పర్యావరణ ఇంజనీర్ పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి
## తెలంగాణ య్యాంటి నార్కోటిక్ బ్యూరో డిఎస్పీ పుష్పన్ కుమార్

**వికారాబాద్,ఆగష్టు 7, ప్రభాతవార్త:** డ్రగ్స్ భారిని పడి ఎంతో మంది యువత జీవితాలు అంధకారమవుతున్నాయని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ య్యాంటి నార్కోటిక్ బ్యూరో డీఎస్పీ పుష్పన్ కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలో ఎస్ఏపీ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్ప్రభావాలే. సైబర్ క్రైం జరగకుండా తీసుకోవాల్సిన విషయాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు మారకద్రవ్యల తీసుకుంటే కలిగే నష్టలపైన ప్రతి ఒక్కరికి అవగాహనా కల్గి ఉండాలని తెలిపారు. స్నేహితులు, బంధువులు, గ్రామస్థులకు ప్రతి ఒక్కరికి అవగాహనా కల్గించాలని సూచించారు ప్రతి ఒక్కరు మారకద్రవ్యలను వ్యతిరేకంగా పోరాడినప్పుడే మారకద్రవ్య రహిత సమాజం నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ఎవరైనా డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలను సేవించిన, సేకరించిన, వ్యాపారం చేసిన పోలీస్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గొప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా సైబర్ క్రైం డీఎస్పీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, నిరక్ష్యారసులలో కన్నా విద్యావంతులలోనే ఎక్కవగా సైబర్ క్రైం కేసులు నమోదు అవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సైబర్ క్రైం నేరాలు జరిగే విధానాలపైన అవగాహనా కల్గి ఉండాలని అన్నారు. ఏ విధమైన సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 హెల్ప్ లైన్ కి కాల్ చేసి తెలియజేయాలని సూచించారు. సైబర్ నేరాలు జరగకుండా ఉండుటకు అవగాహనా ఒకటే మార్గం అని, అత్యాశకు వెళ్లి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దు అని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్ళు ఎన్నోరకాలుగా ప్రజలను మోసం చేయడానికి చూస్తారని, ప్రతి ఒక్కరు సైబర్ నేరగాళ్ళ మోసం చేసే విధానాల పట్ల అవగాహనా పెంచుకొని స్నేహితులు, బంధువులతో చర్చించుకోవాలని తెలిపారు. వికారాబాద్ పట్టణ సీఐ నాగరాజు మాట్లాడుతూ, గంజాయి వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దని, గంజాయి, మారకద్రవ్యల రహిత వికారాబాద్ గా ఏర్పాటు లో మనం అందరం కలసి పని చేయాలని అన్నారు. సైబర్ నేరాలు జరగకుండా అందరు అవగాహనా పెంచుకోవాలని, ఎవరైనా గంజాయి లాంటి మత్తు పదార్థాలు కల్గి ఉన్న, సైబర్ నేరస్థుల బారిన పడిన వెంటనే పోలీసు శాఖకు తెలియజేయాలని అన్నారు. ప్రజలకు సహాయం చేయడం లో ఎల్లప్పుడు వికారాబాద్ పట్టణ పోలీస్ అధికారులు ముందు వరసలో ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.




అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ పుష్పన్‌కుమార్

## నర్సింహ్మ స్వామి దేవాలయాన్ని పరిశీలించిన అధికారులు

**కొందుర్గు, ఆగస్టు 8, (ప్రభాతవార్త) :** కొందుర్గు శివారులో గల పెండ్యాల శ్రీ లక్ష్మీ నర్సింహ్మ స్వామి దేవాలయం గుట్టను దేవాదాయ శాఖ అధికారులు పరిశీలించారు. బుధవారం నాడు కొందుర్గుకు వచ్చిన దేవదాయ ధర్మదాయ శ్రాఖ ఇంజనీరింగ్ విభాగం డీప్యూటీ ఇంజనీర్ ఓంప్రకాష్ సహాయ స్థపతి శివకుమార్‌లు ఎండోమెంట్ ఛైర్మన్ చేవేళ్ల కృష్ణయ్యతో కలిసి దేవునిగుట్టకు వెళ్లారు. అక్కడ పురాతన దేవాలయాని క్షుణ్ణంగా పరిశీలించారు. వందల సంవత్సరాల క్రితం నిర్మించిన దేవాలయం శితిలావస్థకు చేరుకుందని, వర్షం వస్తే కురుస్తుందని వెంటనే మరమ్మత్తులు చేయాలని ఛైర్మన్ అధికారులకు విన్నవించారు. ఇంకా దేవాలయం విశిష్టత గూర్చి గ్రామస్తులు కావలి యాదయ్య, ఇసారి సత్యనారాయణ, ఆలయ ఆర్చకులు జంగం రాజేష్‌లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయం మాజీ ఛైర్మన్ కావలి లక్ష్మయ్య, ఈఓ శ్రీనివాసశర్మ, కమిటీ ధర్మకర్తలు మాధవరెడ్డి, జెగ్గమొల్ల బాల్‌రాజ్, సీలం వేణుగోపాల్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



## టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు : బియ్యం పట్టివేత

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు7,ప్రభాతవార్త :** పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి వ్యాపారం చేస్తున్న వ్యాపారులపైన బుధవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేసి 6కేసులను నమోదు చేయడం జరిగింది.జిల్లా ఎస్‌పి కే నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో ఎక్కడ కూడా పిడిఎస్ బియ్యన్ని ఎవ్వరు కూడా అక్రమంగా తరలించవద్దని జిల్లా వ్యాప్తంగా నిఘాపెట్టి నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం కొడంగల్, యాలాల్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి కొడంగల్ పరిధిలో 5మంది వ్యాపారులపైన,యాలాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక్కరిపై మొత్తం 6మంది వ్యాపారులపైన కేసులు నమోదు చేయడంతోపాటు వారిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. సూమారుగా 35క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని జిల్లా టీస్కకఫోర్స్ ఇంచార్జ్ ఎం వెంకటేషం తెలిపా రు. జిల్లా వ్యాప్తంగా ఎవ్వరైన పిడిఎస్ బియ్యంను తరలించిన వ్యాపారం చేసిన చట్టప రమైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా టాస్క్‌ఫోర్స్ అధికారులతో నిఘాపెట్టడం జరిగిందని అయన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్,పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.



పిడిఎస్ బియ్యంను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

## చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం హామీలు నెరవేర్చాలి

**ఘట్‌కేసర్, ఆగష్టు 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి మేడ్చల్ రూరల్‌జిల్లా ఎస్సీ మోర్చ నాయకులు కోరారు. ఈమేరకు బుధవారం జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు కప్పరగళ్ల కరుణాకర్ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ తహశీల్దార్ రజనిని కలిసి వినతిపత్రం అందజేశారు. చేవెళ్ల డిక్లరేషన్ ద్వారా దళితులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం శోచనీయమని కరుణాకర్ అన్నారు. అభయ హస్తం కింద ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థికసాయం అందించాలని, అర్హులైన దళిత కుటుంబానికి పక్కా గృహం నిర్మాణానికి రూ. 5లక్షలు ఇవ్వాలని, ఎస్సీ ఉపకులాలు, మాల, మాదిగ కార్పొరేషన్లకు సంవత్సరానికి రూ.750 కోట్లు కేటాయించాలని కోరారు. ఎస్సీ హస్టల్ పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు వెంటనే కేటాయించాలని, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధి కోసం సబ్సీడీ ఋణాలకు సంవత్సరానికి వెయ్యి కోట్ల రుపాయాలే బడ్జెట్‌లో కేటాయించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి మహేందర్, ఘట్‌కేసర్ మండల ఎస్సీ మోర్చ అధ్యక్షులు సంకు మల్లేష్, ఉపాధ్యక్షులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతి పత్రం అంద జేస్తున్న దృశ్యం

## 11న శ్రీవెండికొండ సిద్దేశ్వరస్వామి జాతర సమావేశం

**శంషాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త** శంషాబాద్ ప్రజల ఇలవేల్పు శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామి జాత ఏర్పాట్ల కోసం ఈ నెల 11న ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆడి యాల అరుణ్‌కుమార్ తెలిపారు. శంషాబాద్‌లోసుప్రసిద్ధ దేవాలయం శ్రీవెండికొండ సిద్దేశ్వర స్వామి ఆలయంలో ప్రతి ఏటా శ్రావణమాసంలో మూడు రోజులపాటు జాతర వేడుకలను నిర్వహించడం ఆనవా యితీగా వస్తుంది. వారం రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల అనం తరం చివరి మూడు రోజులు అంగరంగ వైభవంగా జాతరను నిర్వహిస్తారు. జాతర ఏర్పాట్లను చర్చించడం కోసం ఈ నెల 11న ఆలయ ప్రాంగణంలో సాయంత్రంమూడు గంటలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆడియాల అరుణ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశానికి హాజరై సూచనలు సలహాలు ఇవ్వగలరని ఆయన కోరారు.



## సకాలంలో రుణాలు చెల్లించి సహకార సంఘం సేవలను వినియోగించుకోండి

### డిసిసిబి డైరెక్టర్ బూర్కుంట సతీష్



**శంషాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త** రైతులు గతంలో తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో చెల్లించి కొత్తరుణాలు పొందాలని ఇతర రైతులకు రుణాలు అందజేయడానికి తోడ్పాటు అందించాలని డిసిసిబి డైరెక్టర్ మాల్కారం సింగిల్ విండో చైర్మన్ బూర్కుంట సతీష్ పిలుపునిచ్చారు. బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగించారు. 11 మంది రైతులకు దీర్ఘకాలిక రుణాల కింద 41,25,000 రూపాయల చెక్కులను అందజేశారు. లక్షరూపాయల లోపు రుణమాఫీ పథకం కింద సహకార సంఘం పరిధిలోని 211 మంది రైతులకు కోటి 20 లక్షల 50వేల రూపాయల రుణాలను మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. మరో 178 మంది రైతుల రుణాల మాఫీ కావలసి ఉన్నదని వీరందరూ మరోసారి దరఖాస్తు చేసుకోవాలని బూర్కుంట సతీష్ సూచించారు. నూతనంగా రైతులు దరఖాస్తు చేసుకుంటే వారికి సభ్యత్వం కలుగజేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో సింగిల్ విండో డైరెక్టర్లు హీరేకార్ శివాజీ పిండి లక్ష్మి కృష్ణారెడ్డి బోనగిరి సత్తయ్య మహమ్మద్ వాజిద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన జూకల్ మాజీ సర్పంచ్



**శంషాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త** శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామ మాజీ సర్పంచ్ పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తన అనుచరులతో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చౌదర్‌గూడ పెద్దతుప్రా పెద్దతుప్రాతండా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు రాజ్‌కుమార్ టి రమేష్ బిక్యానాయక్ కోడూరి నర్సయ్య నాయకులు కార్యకర్తలు మైలార్దేవపల్లిలోని ఎమ్మెల్యే నివాసం వద్ద మండల సీనియర్ నాయకుడు కుడిగంటి చంద్రారెడ్డి జడ్పిటిసి నీరటి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో 200 మంది టిఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.

## నూతన విద్యాశాఖ మంత్రిగా కోదండరాం?

**నందిగామ, ఆగస్టు 7, ప్రభాతవార్త** తొలిదశ తెలంగాణ పోరులో ఉద్యమానికి ఊపిరి పోసి మలిదశ తెలంగాణ ఉద్యమంలో మార్గదర్శకంగా నిలిచి స్వరాష్ట్రాన్ని సాధించారు. తెలంగాణ శాంతి దూతగా పేరొందిన ప్రొఫెసర్ కోదండరాం తనదైన శైలిలో 2023 ఎన్నికల్లో తెలంగాణ జన సమితి తరపున కాంగ్రెస్‌కు పూర్తి మద్దతు ఇచ్చారు. సకల జనులను సబ్బండ జాతులను ఉద్యమకారులను మమేకం చేసి ఆపార్టీ అభ్యర్థుల గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రొఫెసర్ సేవలను గుర్తించినా కాంగ్రెస్ సర్కార్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ప్రకటించిన విషయం విధితమే.లేది ఏమైన తెలంగాణ స్వరాష్ట్రాన్ని సాధించేవరకు అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ యోధునికి విద్యాశాఖ మంత్రి పదవి అప్పగించడం సరైన నిర్ణయమేనని సిఎం రేవంత్ రెడ్డి నిర్ణయం.

## హనుమాన్ ఆలయ ధ్వజస్తంభానికి ఎమ్మెల్సీ విరాళం



**నందిగామ, ఆగస్టు 7, ప్రభాతవార్త** నందిగామ మండలం జంగన్వాడ గ్రామ శివారులో పృధ్వీకాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అభయాంజనేయస్వామి నందీశ్వర గణపతి శిఖర ధ్వజస్తంభం దేవతల ప్రతిష్ట కోసం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి బుధవారం రూ. 1,11,000వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల జగన్ యాదవ్ ఆంజనేయులు జంగా బాల్‌రాజ్ వెంకటయ్య సుధాకర్ యాదయ్య శ్రీకాంత్ నరేష్ వంశీ సాయి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులు

**శామీర్‌పేట, ఆగస్టు 7, ప్రభాతవార్త** శామీర్‌పేట మండల కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వద్దఅంబేద్కర్ భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మండల దళితసేన నాయకులు ఆ నిర్మాణ పనులను పరిశీలించారు. బుధవారం శామీర్‌పేట మండల కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణ పనులు ఇటీవల ప్రారంభం కావటంతో ఆ పనులను మండల దళితసేన అధ్యక్షులు వి.మురళి, పలువురు నాయ కులు బి. నాగరాజు, బాలేశ్, మరి కొందరు నాయకులు పరిశీలించారు. దీనిలో మండల సంబంధిత జడ్పీ ఎఇ సాన, కాంట్రాక్టర్ జగన్, తదితరులు పాల్గొన్నారు. ఎంపి నిధులు 15లక్షలు, ఎమ్మెల్యే నిధులు 10లక్షలు మంజూరు అయిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం ఎంపి నిధులతో నిర్మాణ పనులు జరుగుతున్నట్లు నాయకులు తెలిపారు.





స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ కొండల్ రెడ్డి



స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంపై అవగాహన కల్పిస్తున్న చైర్‌పర్సన్



కొండారెడ్డిపల్లిలో మొక్కలు నాటుతున్న దృశ్యం



విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకుంటున్న డిఎల్‌పిఓ శంకర్ నాయక్.

# స్వచ్ఛదనం-పచ్చదనంతోనే ఆరోగ్యం

### జిల్లా ప్రజా పరిషత్ సిఈవో కృష్ణారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 7, ప్రభాత వార్త:** వర్షాకాల సీజన్ వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరా ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బంధన్ కుంట నుంచి వచ్చే నాలాను మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఇంటి నుండి వెలువడే తడిపొడి చెత్తను వేర్వేరు చేసి మున్సిపల్ చెత్తబండిలోనే వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటి వద్ద పాడైన కూలర్లు, టైర్లు, పూలకుండీల్లోని నీటిని తొలగించి దోమల వృద్ధిని ఆరికట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు కమిషనర్ పి. వేమన రెడ్డి, వార్డు ఆఫీసర్ చంద్రం, సూపర్వైజర్ వినోద్, గ్రామస్థులు అల్వాల్ దర్శన్ గౌడ్, బి. రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### రుద్రారంలో..

**కొడంగల్ రూరల్, ఆగస్టు 7 (ప్రభాత వార్త):** స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం కొడంగల్ మండలం రుద్రారం గ్రామంలో తహసీల్దార్, ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్ గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్రామాన్ని సందర్శించి చేపట్టే పనులు, మురికి కాల్వలను శుభ్రపర్చడం, తాగునీటి పైపులైన్ల లీకేజీలను మరమ్మతు చేయడం తదితర వాటిని పరిశీలించారు. వర్షాకాలం కావడంతో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

### కేశంపేటలో..

**కేశంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డి పల్లి గ్రామంలో బుధవారం పచ్చదనం స్వచ్ఛదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ స్వచ్ఛదనం పచ్చదనంతోనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని తద్వారా గ్రామాలలోని ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.

అనంతరం వనమహోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిడివో రవిచంద్ర కుమార్‌రెడ్డి ఎంపిఒ కృష్ణయ్య గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి శిరీష ఏపివో అజీజ్ పంచాయతీ కార్యదర్శి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

### కొత్తూర్‌లో..

**కొత్తూర్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని బుధవారం కొత్తూర్ పురపాలికలో స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామస్థులకు అవ గాహన కల్పించారు. అనంతరం చైర్‌పర్సన్ లావణ్యదే వేందర్‌యాదవ్ మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం, పచ్చదనం రెండు నిరంతర ప్రక్రియాలని అన్నారు. ప్రతి ఇంటికి ఒక మొక్క, ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. పచ్చదనం,స్వచ్ఛదనం కార్యక్రమాల్లో ప్రజలు స్వయంగా భాగస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపాల్ కమిషనర్ బాలాజీ, వైస్ చైర్మెన్ రవి, కౌన్సిలర్ మాదారం నరసింహగౌడ్, బ్యాగరి యాదయ్య, జె.శివ, కె.లక్ష్మయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఉన్నారు.

### గ్రామాల్లో పరిశుభ్రత పనులు మెరుగుపడాలి

**బొంరాస్‌పేట్, ఆగస్టు7, ప్రభాతవార్త :** జిల్లా పంచాయతీరాజ్‌శాఖ అధికారి (డిఎల్‌పిఓ) స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని టేకులగడ్డతాండ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగ్రామపంచా యతీలో రోడ్లను పరిశుభ్రం చేయడం గుంతలను మట్టితో నింపడం, మిషన్‌భగీరథ ట్యాంకులను శుభ్రం చేయడం, గుంతలలో ఉన్న నీటిని బయటకు పంపించడం వంటివి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాఘశాల అవరణలో పిచ్చిమొక్కలు ఉండకుండా తొలగించి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లడంతోపాటు దోమల నివారణ కోసం రసాయనాలను పిచికారి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమం లో పాలనధికారి శ్రీనివాస్, ఎచ్ఎం గౌరారం గోపాల్, అంగన్‌వాడి టీచర్ భాగ్యలక్ష్మి, బుజ్జిబాయి, జెమినిబాయి, కార్యదర్శి సేవ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

### గుండ్లపోచంపల్లిలో...

**మేడ్చల్, ఆగస్టు 7. ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడలో బుధవారం స్వచ్ఛ దనం పచ్చ దనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు మీద గుంతలను పూడ్చివేసి, ప్రభుత్వ స్థలాలను శుభ్రం చేయడం, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంఎ జాన్ శ్యాం సన్, జిల్లా ప్రత్యేక అధికారి వినోద్, మున్సిపల్ కమిష నర్ స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### హకీంపేట్,సింగాయిపల్లిలో..

**శామీర్‌పేట, ఆగస్టు 7, ప్రభాతవార్త** తూంకుంట మున్సి పాల్టీలోని హకీంపేట్, సింగాయిపల్లి (2,8వ వార్డులలో) గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని ఆయా వార్డులలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, కౌన్సిలర్ కె.సురేశ్, స్పెషల్ ఆఫీసర్ వీణ, కమిషనర్ ఆర్ వెంకటగోపాల్, మేనేజర్ శ్రవణ్‌కుమార్, పలువురు పాల్గొని మొక్కలను నాటారు. ప్రాథమిక పాఠశాలను, అంగన్‌వాడి కేంద్రాలను, పలు రోడ్లను వారు పర్యటించి పరిశీలించారు. గుంతలుగా ఉన్న రోడ్లలో మొరం వేయించారు. ఆయా వార్డులలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. ఆయా వార్డులలో పలువురు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సింగాయిపల్లి పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్రామ్‌రెడ్డి, పలువురు టీచర్లు, ఆశవర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### తుర్కపల్లిలో..

శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం జరిగింది. బుధవారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం మండల స్పెషల్ ఆఫీసర్ సైదులు ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలో అధికారులు పర్యటించి అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలలు, రోడ్లు, మురికికాలువలు పరిశీలించారు. గ్రామంలోని ఓ వెంచర్‌లో మొక్కలను అధికారులు నాటారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సైదులు, ఎంపిడిఓ మమతాబాయి, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, పలువురు అధికారులు, సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ఆశవర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### వార్డు పరిశుభ్రత మనందరి బాధ్యత

**షాద్‌నగర్, ఆగస్టు 8, (ప్రభాతవార్త) :** వార్డును పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత వార్డులోని ప్రతి ఒక్కరి పై ఉందని, కాలనీలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు కౌన్సిలర్ శాంతమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కారక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డులోని కాలీ ప్రదేశాల్లో పెరిగిన పిచ్చిమొక్కలను చదును చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఇండ్ల మధ్యలో ఉన్న కాలీ స్థలాల్లో చెత్త వేయకుండా ప్రజలందరు సహకరించాలని ఇంటి ముందకు వచ్చే చేత్త బండ్లలోనే వేయాలని ఆమె కోరారు. కాలనీలు పరిశుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యాలు బాగుంటాయని అన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసర ప్రాంతాలో చేత్త చెదారం వేయడం ద్వారా ఇండ్లలోకి దోమలు అధికంగా వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. కాలనీ ప్రజల సహకారంతోనే వార్డు అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సుధీర్, నవాజ్, మహిపాల్‌రెడ్డి, గంగిరెడ్డి, జగన్ వాసు, శ్రీశైలం, మున్సిపల్ సిబ్బంది వార్డు ఇంఛార్జీ రాజశేఖర్, ఆర్పీ కిరణ్మయి, జవాన్ నర్సింహ్మా, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### పరిశుభ్రత పాటించి మొక్కలు పెంచాలి

**ఘట్‌కేసర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లో స్వచ్ఛధనం-పచ్చధనం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో అంతకుముందు తెలంగాణ సిద్ధాంతకర్త స్వర్గీయ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఘట్‌కేసర్ ఎంపిడిఓ ఎల్.గీతారెడ్డి, మిషన్‌భగీరథ ఏఈ అఖిల, గ్రామకార్యదర్శి ఆర్.కవిత, మాజీ ప్రజాప్రతినిధులు కలిసి ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా స్వచ్ఛధనం-పచ్చధనం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, పంచాయతీ సిబ్బంది మొక్కలు నాటి నీరు పోశారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు వేముల మమతగౌడ్, నానావత్ రూప్‌సింగ్ నాయక్, బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, వేముల పరమేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు గుర్జకుంట నర్సింహ్మా, నానావత్ సురేశ్‌నాయక్, పైళ్ల లత, నాయకులు శివాజీనాయక్, మల్లేశ్‌గౌడ, శ్రీనివాస్, దిలిప్, మణిశరణ్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం



సింగాయిలపల్లిలో మొక్కలను నాటుతున్న రాజేశ్వర్‌రావు,పాల్గొన్న కౌన్సిలర్ సురేశ్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ వీణ, కమిషనర్ వెంకటగోపాల్



స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కౌన్సిలర్ శాంతమ్మ తదితరులు



ఘణాపూర్‌లో మొక్కలు నాటుతున్న మహేశ్‌గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు

## ఉపాధ్యాయ వృత్తి వెలకట్టలేనిది

### బిక్షపతి బేగరి రాజు, కవి నిర్మల కిషోర్



**మొయినాబాద్ , ఆగస్టు 7, ప్రభాతవార్త** మొయినాబాద్ మండల పరిధిలోని గల ఎత్‌బార్‌పల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేకగూడ బిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు హెడ్మాస్టర్ వెంకట్ స్వామి వినోద్ కుమార్‌గాకి వీడ్కోలు సన్మానసభ ఏర్పాటుచేశారు. దీని ముఖ్య అతిధిగా ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేగరిరాజు కవి గాయకులు నిర్మాల కిషోర్ ఎత్తుబారుపల్లి మాజీ ఉప సర్పంచ్ మేకగూడ బిక్షపతి మాట్లాడుతూ గురువు ఈ సమాజానికి ఒక దిక్సూచి లాంటి వారు అని ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పినటువంటి గురువులను సన్మానించుకోవడం అంటే అదృష్టంగా భావించాలి అన్నారు. అంకిత భావంతో ఎంతోమంది విద్యార్థులు తీర్చిదిద్ది బదిలీపై ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకోవడం మంచి శుభపరిణామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ మంగ మైముదా సెక్రెటరీ విక్రమ్‌రెడ్డి కుమ్మరి రమేష్ మల్లని దాసు మల్లని రాజు అర్జున్‌గౌడ్ మేకగూడ కుమారేష్ శ్రీనివాస్ కిరణ్ కుమార్ నక్కలపల్లి తోల్కట్ట గ్రామాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సురంగల్‌లో తల్లిపాల వారోత్సవాలు

**మొయినాబాద్ , ఆగస్టు 7, ప్రభాతవార్త** మొయినాబాద్ మండలంలోని సురంగల్‌లో ప్రభుత్వ పాఠశాలలో అంగ్‌వాడీ కేంద్రంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు బుధవారం అంగన్‌వాడీ టీచర్ తిమ్మగల లక్ష్మి నిర్వహించారు. గర్భిణులను తల్లులను వాళ్ల ఇంట్లో ఉండేటువంటి ఇంటి యజమానులు అత్తలను అందరిని పిలిపించి సమావేశం ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలతోనే పసిబిడ్డ యొక్క ఎదుగుల క్షేమకరమని తల్లిపాల యొక్క ఉన్నత్వాన్ని గొప్పతనాన్ని తల్లిపాల ఆరోగ్యాన్ని వారికి కొన్ని సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో గర్భిణులు తల్లులు తదితులుపాల్గొన్నారు.





## మృతుడి కటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**కేశంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామానికి చెందిన వడ్ల బ్రహ్మచారి గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులకు దశ దిన కర్మ కార్యక్రమం సందర్భంగా గ్రామానికి చెందిన కాం గ్రెస్ నాయ కులు బుధవారం ఆర్థిక సాయంగా 10,500 రూపాయలను మృతిడి భార్య రమాదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజామాజీ ఉపసర్పంచ్ తైద పర్వతాలు మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు కోడూరు రాములు కా ంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోడూరు శ్రీశైలం రవీందర్ గౌడ్ జట్టూరి నరేందర్‌రెడ్డి కోడూరు నర్సింలు ఎదురె మల్లేష్ గోపని భీమయ్య పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత



**కేశంపేట, ఆగస్టు 7, ప్రభాతవార్త** కేశంపేట మండల పరిదిలోని కొత్తపేట గ్రామానికి చెందిన రొయ్యల లక్ష్మయ్య ఆకస్మికంగా బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మృతుని కుబుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా 6000 వేల రూపాయలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ కామ్లేకార్ నవీన్‌కుమార్ తాజా మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్ తాజా మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్ తాజా మాజీ ఉపసర్పంచ్ నరేష్‌యాదవ్ తాజా మాజీ వార్డు సభ్యులు జగన్‌రెడ్డి కృష్ణ నాయకులు మామిడి యాదయ్య గౌడ్ నిర్దవెల్లి ఆంజనేయులు కామ్లేకార్ శ్రీనివాస్ దానగల్ల వెంకటేష్ మసిఉద్దీన్ పాల్గొన్నారు.

## అమ్మిన ప్లాట్లను కుమారులకు జీపీఏ చేసిన వ్యక్తులపై కేసు

**ఘట్‌కేసర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** గతంలో విక్రయించిన ప్లాట్లకు తిరిగి తన కుమారులకు జీపీఏ చేసిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామ సర్వేనంబర్ 10 లోని భూమిలో కటికం రాములు, కంట్లం శ్రీశైలంలు గతంలో లేఔట్ చేసి ప్లాట్లు విక్రయించారు. ప్లాట్లు కొనుగోలు చేసిన వారు ఆస్థలాలను తమ ఆధీనంలో ఉంచుకున్నారు. ఇటీవల కటికం రాములు కొన్ని ప్లాట్లను తన కుమారులు రాము, లక్ష్మణ్‌ల పేర్ల మీద జీపీఏ చేసి ప్లాట్లను ఖాళీ చేయాలని ప్లాట్ల యాజమానులను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని బాధితులు ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు నలుగురిపై కేసపు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ సీఐ సైదులు తెలిపారు.

## ఐడియా ఎస్టేట్‌పై కథనం అవాస్తవం: సంస్థ డైరక్టర్లు

### హెచ్ఎండీఏ, మున్సిపల్ నియమ నిబంధనలు ఉల్లఘించలేదు



మాట్లాడుతున్న ఐడియా ఏస్టేట్ సంస్థ డైరక్టర్లు రవీందర్ రెడ్డి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 7, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ అన్నోజిగూ డలో ఐడియా ఏస్టేట్‌పై పత్రికల్లో వెలువడిన కథనం అవాస్తమని ఆ సంస్థ డైరక్ట ర్లు ఖండించారు. అన్నోజిగూడలో బహుళ అంతస్తుల భవంతులు నిర్మిస్తున్న ఐడి యా ఏస్టేట్ సంస్థ రోడ్లను 20 ఫీట్లు చూపించి హెచ్ఎండీఏ, మున్సిపల్ నుండి అనుమతులు పొందిందని ఓ పత్రికలో వెలువడిన కథనం అవాస్తవమని ఆ కంపె నీ డైరక్టర్లు బి. పవన్ కుమార్ రెడ్డి, ఎస్. రవీందర్ రెడ్డిలు బుధవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. తమ సంస్థ హెచ్ఎండీఏ, మున్సిపల్‌చే ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా అన్ని రకాల అనుమతులు పొందిందని తెలిపారు. ఐడియా ఏస్టేట్ చేపట్టిన నిర్మాణానికి 40 ఫీట్ల రోడ్డు ఉందని మరో వైపు 30 ఫీట్ల రోడ్డు ఉందని తెలిపారు. సంస్థ నిర్మా ణం చేపట్టిన ప్రధాన స్థలానికి 40 ఫీట్ల రోడ్డు ఉందని అన్నారు. ఎక్కడా 20 ఫీట్ల రోడ్డు లేదని తెలిపారు. కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తను ఖండిస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తుల సమక్షంలో సంస్థకు గల ప్రధాన రోడ్డును డైరక్టర్లు కొలతలు చేసి 40 ఫీట్లు ఉందని చూపించారు. ఎక్కడా నియమ నిబంధనలు తమ సంస్థ ఉల్లఘించలేదని సంస్థ డైరక్టర్లు విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

## పద్మారంలో తల్లిపాల వారోత్సవాలు



**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 7,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పద్మారం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలు పిల్లలకు కలిగె ఉపయోగం గురించి గ్రామస్తులకు వివరించారు. ప్రతి తల్లి తమ పిల్లలకు తప్పనిసరిగా ముర్రుపాలు తాగించాలని అంగన్‌వాడి కార్యకర్త ఊర్మిళ సూచించారు. అలాగే గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్లన పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగ పుడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్‌లు పద్మమ్మ తదితరులు ఉన్నారు.

## ఘనంగా రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు

**ఘట్‌కేసర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని శ్రీగోదాసమేతరంగమన్నార్‌నాయకస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం అశ్వవాహనసేవ, గజవాహనసేవ, తిరునక్షత్రం నిర్వహించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు ఉత్సవ మూర్తులను మంగళయిద్యాలు, గోవింద నామ స్మరణ మధ్య పల్లకిలో ఊరేగించారు. ఆలయంలో నిత్యవిధి, అశ్వవాహన సేవ, అండాల్ (గోదాదేవి) తిరునక్షత్రం అభిషేకం, సాయంత్రం గజవాహన సేవ నిర్వహించారు. గురువారం ఉదయం 11 గంటలకు గోదారంగనాయకస్వామి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం 6 గంటలకు గరుడసేవ జరుగుతందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ధర్మకర్త లక్ష్మణాచార్యులు కోరారు.

